తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 7, 2025 | సంపుటి-1 సంచిక-57 పేజీలు - 12
The Largest Readers Local Digital




# మరో ఉద్యమానికి రంగం సిద్ధం!

**కదిలించిన సిరి వరుస కథనాలు**




- కాసాల సర్కారు భూమిపై కదులుతున్న పార్టీలు
- 17 ఏళ్ళనాటి పోరాటానికి ప్రాణం పోయనున్నారా ?
- కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయా ?
- సిరి కథనాలపై అధికారుల్లో కదలిక

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలోని ప్రభుత్వ భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సిరి దినపత్రికలో కాసాల సర్కారు భూమి కబ్జా భాగోతం వెలుగులోకి తీసుకురావడంతో జిల్లా వ్యాప్తంగా అటు అధికారులను, ఇటు ప్రజా ప్రతినిధులను కదిలించింది. కాసాల గ్రామంలోని సర్వే నంబర్ **336**లో ఓ భూస్వామి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయడానికి నకిలీ సర్టిఫికెట్లను సృష్టించి అధికారులను, న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టించారు. ఈ విషయాన్ని సిరి వరుస కథనాలను ప్రచురించడంతో కాసాల సర్కారు భూమి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ భూమిని కాపాడడమే కాకుండా దశాబ్దాల క్రితం పోరాటం చేసిన నిరుపేదలకు దక్కేలా మళ్ళీ ఉద్యమాన్ని చేపట్టడానికి సీపీఎం పార్టీ రంగం సిద్ధం చేస్తుంది..అంతే గాకుండా జిల్లాకు చెందిన ప్రధాన పార్టీ నాయకులు సైతం స్పందించడం జరుగుతోంది..

(హత్నూర-సిరిన్యూస్)

వివరాలు 3లో

# కష్టాల్లో చేయూత
# జనం మెచ్చిన నేత

ఆపద్బాంధవుడు చింతల వెంకట్రామిరెడ్డి



- ప్రజా సేవలోనూ, ఆధ్యాత్మిక సేవలోనూ అందెవేసిన చేయి
- ప్రజలకు కష్టమొస్తే మరుక్షణం నేనున్నానంటూ భరోసా
- మృతుల కుటుంబాలకు, బాధితులకు ఆపన్నహస్తం
- పిఎసిఎస్ ఛైర్మన్‌గా రైతుల అభివృద్ధికి విశేష కృషి
- దేవాలయాలకు ఆర్థిక సహకారం అందించిన సేవా పరాయణుడు

5&6 లో



వజ్ర సంకల్పుడు.. సున్నిత మనస్కుడు. ప్రేమ కలిగితే కరుణ కురిపిస్తారు. ఎవరికి కష్టమొచ్చినా తట్టుకోలేరు. అందరి కష్టం తన కష్టమనుకునే స్వభావం. ఎవరైనా సాయంకోరి వస్తే చేతనైనంత తోడ్పాటునిస్తారు. కష్టాల్లో ఉండి అడగలేని వారికి కూడా వారి మనసు తెలుసుకొని సహాయం చేస్తారు. కార్యకర్తలకు కష్టమొస్తే నేనున్నాని ముందుంటారు. ప్రజలకు కష్టమొస్తే తోడుగా నిలుస్తారు. ఆ గుండెల్లో అపారమైన ఆర్ద్రత. ఆ ఆలోచనల్లో అంతులేని మానవీయత ఆయన సొంతం ఆయనే శివంపేట్ పిఎసిఎస్ ఛైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి. రాజకీయ నాయకుడిగానే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ అందెవేసిన చేయి.ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనకెవరూ సాటిరనే చెప్పాలి. అలాంటి సేవాతత్పరుడు, ప్రజా నాయకుడు వెంకట్రామిరెడ్డికి సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

- (శివంపేట, సిరి న్యూస్)

## పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

పట్టించుకోని ప్రత్యేక అధికారులు

- గ్రామ సభలకు రాని స్పెషల్ ఆఫీసర్లు
- కార్యదర్శులపై పనిభారం

4



## గళమెత్తిన గులాబీ దండు



- డంపింగ్ యార్డు పనులు ఆపాలని ఆందోళన
- సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా, నిరసన
- ఆపకపోతే పోరాటం ఉధృతం చేస్తాం
- నర్సాపూర్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింత ప్రభాకర్ అల్టిమేటం

2

## నర్సాపూర్ బంద్ విజయవంతం


- స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు
- పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో



## శిథిలావస్థలో.. చెరువులు

- మట్టితో నిండిన కాలువలు
- చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు
- మరమ్మత్తుల కోసం ఎదురుచూపులు

4





# గళమెత్తిన గులాబీ దండు

- దంపింగ్ యార్డు పనులు ఆపాలని ఆందోళన
- సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా, నిరసన
- ఆపకపోతే పోరాటం ఉధృతం చేస్తాం
- నర్సాపూర్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింత ప్రభాకర్ అల్టిమేటం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6(సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్ లోని డంపింగ్ యార్డ్ పనులు వెంటనే నిలిపివేయాలని సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట గులాబీ శ్రేణులు కదం తొక్కారు. నర్సాపూర్, సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, చింత ప్రభాకర్ గురువారం బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ..గుమ్మడిదల మండల ప్యారానగర్‌లో 152 ఎకరాలలో డంపు యార్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణంతో మరో లగచర్ల ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బయట ప్రపంచానికి తెలియని ఊరుగా ప్యారా నగర్ ఉండటంతో అక్కడ డంప్ యార్డ్ నిర్మించడం చాలా దారుణమని వాపోయారు. వందల సంఖ్యలో పోలీసు బలగాలతో అరెస్టు చేసి డంప్ యార్డ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. పథకాలు అమలు చేయడానికి ఎన్నికల కోడ్ అడ్డు వచ్చినప్పుడు డంపు యార్డుకు ఎన్నికల కోడ్ అడ్డు రాలేదా అని సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్యారా నగర్ మరో జవహర్ నగర్ గా మారబోతోందని, కోర్టు ఆర్డర్ ను కూడా ధిక్కరించి, వందల వాహనాలతో రాత్రికి రాత్రి డంపు చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డంప్ యార్డును నిలుపుదల చేయకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని సునీతారెడ్డి, చింత ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా బందలో పాల్గొన్న ప్రజలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు
- పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో
- బంద్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గురువారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. నర్సాపూర్ పట్టణంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు.బంద్‌కు మద్దతుగా వ్యాపారస్తులు, విద్యాసంస్థలు మూసివేశారు. బంద్ సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిలిపివేయాలి. ఈ డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాల నల్లవల్లి కొత్తపల్లి ,నాగిరెడ్డి గూడెం, గుమ్మడిదల ప్రజలు అనారోగ్యాలకు గురవుతారు నర్సాపూర్ అడవిలో నుండి వర్షాలు కురిసినప్పుడు కలుషిత నీరు అంతా రాయరావు చెరువు లోకి రావడం జరుగుతుంది. గ్రౌండ్ వాటర్ కూడా కలుషితమై పట్టణ ప్రజలు అనారోగ్యాలకు గురవుతారు. 144 సెక్షన్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను భయభ్రాంతులను చేసి అరెస్టులు చేస్తున్నారు. అఖిలపక్ష నాయకులను నిర్బంధించడం అనుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్లస్ మల్లేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ కౌన్సిలర్లు ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు





# కృష్ణవేణి పాఠశాలలో వసతులు కరవు

- స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన
- ఫీజులు గుంజుతున్నా.. కనీస సౌకర్యాలు కల్పించడం లేదు..
- అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపణ

**ఝరాసంగం ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అల్లిపూర్ లోని కృష్ణవేణి పాఠశాల తీరుపై విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని పదవ తరగతి విద్యార్థులకు అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయిస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని విద్యార్థులకు కనీసం తెలుగు ఇంగ్లీష్ కూడా చదవడానికి రావట్లేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపణలు చేసారు, పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినా యజమాన్యం స్పందించకుండా పట్టించుకోవట్లేదు ఫీజులు మాత్రం సమయానికి వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆయన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలోని ప్రభుత్వ భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సిరి దినపత్రికలో కాసాల సర్కారు భూమి కబ్జా భాగోతం వెలుగులోకి తీసుకురావడంతో జిల్లా వ్యాప్తంగా అటు అధికారులను, ఇటు ప్రజాప్రతినిధులను కదిలించింది. కాసాల గ్రామంలోని సర్వే నంబర్ 336లో ఓ భూస్వామి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయడానికి నకిలీ సర్టిఫికెట్లను సృష్టించి అధికారులను, న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టించారు. ఈ విషయాన్ని సిరి వరుస కథనాలను ప్రచురించడంతో కాసాల సర్కారు భూమి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ భూమిని కాపాడడమే కాకుండా దశాబ్దాల క్రితం పోరాటం చేసిన నిరుపేదలకు దక్కేలా మళ్ళీ ఉద్యమాన్ని చేపట్టడానికి సీపీఎం పార్టీ రంగం సిద్ధం చేస్తుంది..అంతే గాకుండా జిల్లాకు చెందిన ప్రధాన పార్టీ నాయకులు సైతం స్పందించడం జరుగుతోంది..

(హత్నూర-సిరిన్యూస్)

# మరో ఉద్యమానికి రంగం సిద్ధం!

## కదిలించిన సిరి వరుస కథనాలు

- కాసాల సర్కారు భూమిపై కదులుతున్న పార్టీలు
- 17 ఏళ్ళనాటి పోరాటానికి ప్రాణం పోయనున్నారా ?
- కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయా ?
- సిరి కథనాలపై అధికారుల్లో కదలిక




హత్నూర మండలం కాసాల గ్రామంలోని సర్వే నంబర్ 336లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు, నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు మళ్ళీ ఉద్యమానికి నాంది పలుకుతున్నారు. 17 ఏళ్ళ క్రితం చేపట్టిన ఉద్యమానికి మళ్ళీ ఊపిరిపోసేందుకు ఎర్రజెండా నాయకులు ముందుకొస్తున్నారు. ప్రత్యేక పోరాటానికి నిలయంగా నిలిచిన కాసాల భూమిపై నిరుపేదలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే పోరాటాల భూమిపై మరోమారు పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నారు. 2007లో కాసాల గ్రామానికి చెందిన నిలువ నీడ లేని నిరుపేదలు సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నంబర్ 336లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగించారు. పేదల పక్షాన నిలబడిన సిపిఎం పార్టీ వారికి పూర్తి అండగా నిలిచింది. అక్కడే గుడిసెలు వేసుకొని జీవనం సాగించారు. ఆ జాగాలను దక్కించుకోవడం కోసం పేదలు అక్కడి నుండే పోరు బాట పట్టారు. నిరసన కార్యక్రమాలు, పాదయాత్రలు నిర్వహించారు. వారికి అండగా నిలబడిన ఓ సిపిఎం పార్టీ నాయకుడు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచారు. సుమారు ఏడాది పాటు ఉవ్వెత్తున జరిగిన భూ పోరాటం అప్పట్లో రాష్ట్ర స్థాయిలో పెద్ద సంచలనం సృష్టించింది. సిపిఎం పార్టీ జాతీయ స్థాయి నాయకులు సైతం భూ పోరాటంలో పాల్గొని పేద ప్రజలకు బాసటగా నిలిచారు. అయితే పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసిన సిపిఎం నాయకులపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. వారిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. అయినా భూ పోరాటం ఆగలేదు. పేదల కోసం జైలు శిక్షను అనుభవించిన సిపిఎం నాయకులు పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. పోరాటాల ప్రకంపనలకు దిగొచ్చిన అధికార యంత్రాంగం సదరు భూమిలో ఇది ప్రభుత్వ భూమి అంటూ లిఖించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించి నిజమైన పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు కార్యాచరణ ప్రారంభించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసి ఉంచారు.







### పేదలకు భూమి పంచుతారా ?

పదిహేడేళ్ళ క్రితం కాసాల భూమిపై పోరాటం చేసిన పేదలను కాంగ్రెస్ సర్కార్ గుర్తిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గుడిసెలు వేసుకున్న పేదలపై లాఠీ ఝులిపించి తరిమివేసిన అధికారగణం, పాలకవర్గం..అప్పనంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న రాబంధులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని పేదలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లేనిపక్షంలో మళ్ళీ భూపోరాటం మొదలు పెట్టడానికి సీపీఎం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు ఉద్యుక్తులవుతున్నారు. గతంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు తయారు చేసిన అర్హుల జాబితాను మళ్లీ పునరుద్ధరించి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతున్నారు.





# శిథిలావస్థలో.. చెరువులు



- మట్టితో నిండిన కాలువలు
- చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు
- పట్టించుకోని అధికారులు
- మరమ్మత్తుల కోసం ఎదురుచూపులు

**ఝరాసంగం, ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ప్రతి ఏటా వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నీటితో నిండుకుంటున్నాయి.కానీ నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు అవస్థలకు గురవుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరా సంగం మండలం వ్యాప్తంగా ఏడాకులపల్లి లో కొత్తూరు వాగు, రాళ్ళ వాగు చెరువుల. మేదపల్లి శివారులో గుండం చెరువు, ఏనుగుల చెరువు, ఈదులపల్లిలో కప్పలగా వాగు చెరువు, రాచన్న వగు చెరువు, గంగాపూర్ లో ఒక్క చెరువులు ఉన్నాయి. ఆయా చెరువులు కింద 2 వెలు ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంటుందనీ అధికారుల లెక్కలు ఉన్నాయి. కానీ వాటి తూములు, సీసీ కాలువలు శిథిలావస్థకు చేరడంతో కనీసం 2 వందల ఎకరాలు కూడా నీరు చేరడం లేదు. పుష్కలమైన నీటి వనరులు ఉన్నప్పటికీ రైతులు పండించే వివిధ రకాల పంటలకు నీరు అందకపోవడంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.ఝరాసంగం మండల వ్యాప్తంగా ఉన్న 7 పెద్ద చెరువులకు ఉండగా పొట్టి పల్లి బర్దిపూర్, చిల్కపల్లి, చిలేపల్లి, ఎల్గోయి తదితర గ్రామాల్లో చిన్నచిన్న చెరువులు ఉన్నాయి. వాటి తూములు శిథిలావస్థకు చేరుకోగా మంటి కాలువలు ఉండటంతో చివరి ఆయకట్టు రైతులకు నీరు చేరడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు గ్రామస్తులు పలుమార్లు చెరువుల మరమ్మత్తులు చేయాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులకు సంబంధించిన కాలువలను, తుములను మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.





### -వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి: ఎన్. సంగమేశ్వర్, రైతు, మేదపల్లి

ఏనుగుల చెరువును గత 50 సంవత్సరాల క్రితమే నిర్మించారు, చెరువు క్రింద ఒక్క 107 ఎకరాల ఆయకట్ట ఉంది. ఈ చెరువు ద్వారా 27 ఎకరాలకు మాత్రమే సాగుకు నోచుకుంటుంది. చెరువు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో చెరువులో ఉన్న నీరు కూడా ఉపయోగపడడం లేదు. ప్రస్తుతం ఈ చెరువు పరిస్థితి శిథిలావస్థకు చేరుకుంది. చెరువుకు సంబంధించిన తూము పనిచేయడం లేదు దయచేసి చెరువు మరమ్మతులు చేపట్టి నూతన తూమును నిర్మించండి.





# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

## పట్టించుకోని ప్రత్యేక అధికారులు

- గ్రామ సభలకు రాని స్పెషల్ ఆఫీసర్లు
- కార్యదర్శులపై పనిభారం

**పాపన్నపేట ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా పాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. పాపన్నపేట మండల పరిదిలో ప్రస్తుతం 36 గ్రామపంచాయతీలు ఉండగా వివిధశాఖలలో పనిచేసే అధికారులను గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. అయితే ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలను తరచూ సందర్శిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ కార్యదర్శి సమన్వయంతో పరిష్క రించాల్సి ఉంటుంది. కానీ పాపన్నపేట మండలంలో ఈ తీరు కనబడటం లేదు. ప్రత్యేక అధికారులు కనీసం గ్రామపంచాయతీ వైపు కన్నెత్తి చూడటం లేదు.

పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహిస్తే ప్రత్యేక అధికారులు వారి సొంత కార్యాలయంలోకి రిజిస్టర్ తెప్పించుకుని సంతకాలు చేస్తూ ఉన్నతాధికారులను మభ్యపెట్టిస్తున్నారు. ఓవైపు గ్రామాల్లో మురికి కాలువలు, మిషన్ భగీరథ త్రాగునీరు, వీది దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలు వెక్కిరిస్తుండగా ప్రత్యేక అధికారులు మాత్రం అటువైపు. తొంగి చూడకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇదిలా ఉంటే గ్రామంలో నెలకొన్నసమస్యలను తీర్చడంలో పంచాయతీ కార్యదర్శులపై పనిభారం ఎక్కువ అవుతుందని ఇప్పటికే ఎన్నో సందర్భాల్లో వారు తెలిపారు. ఇదే విషయమై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ప్రత్యేక అధికారులను గ్రామ పంచాయతీలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





వజ్ర సంకల్పుడు.. సున్నిత మనస్కుడు. ప్రేమ కలిగితే కరుణ కురిపిస్తారు. ఎవరికి కష్టమొచ్చినా తట్టుకోలేరు. అందరి కష్టం తన కష్టమనుకునే స్వభావం. ఎవరైనా సాయంకోరి వస్తే చేతనైనంత తోడ్పాటునిస్తారు. కష్టాల్లో ఉండి అడగలేని వారికి కూడా వారి మనసు తెలుసుకొని సహాయం చేస్తారు. కార్యకర్తలకు కష్టమొస్తే నేనున్నాని ముందుంటారు. ప్రజలకు కష్టమొస్తే తోడుగానిలుస్తారు. ఆ గుండెల్లో అపారమైన ఆర్ద్రత. ఆ ఆలోచనల్లో అంతులేని మాన వీయత ఆయన సొంతం ఆయనే శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి. రాజకీయ నాయకుడిగానే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ అందెవేసిన చేయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనకెవరూ సాటిరనే చెప్పాలి. అలాంటి సేవాతత్పరుడు, ప్రజా నాయకుడు వెంకట్రామిరెడ్డికి సిరి న్యూస్ ప్రత్యేక కథనం..

(శివంపేట, సిరి న్యూస్)



- ప్రజా సేవలోనూ, ఆధ్యాత్మిక సేవలోనూ అందెవేసిన చేయి
- ప్రజలకు కష్టమొస్తే మరుక్షణం నేనున్నానంటూ భరోసా
- మృతుల కుటుంబాలకు, బాధితులకు ఆపన్నహస్తం
- పీఏసీఎస్ చైర్మన్‌గా రైతుల అభివృద్ధికి విశేష కృషి
- దేవాలయాలకు ఆర్థిక సహకారం అందించిన సేవా పరాయణుడు

# కష్టాల్లో చేయూత జనం మెచ్చిన నేత

## ఆపద్భాంధువుడు చింతల వెంకట్రామిరెడ్డి



### రాజకీయం ప్రస్థానం..

వెంకట్రామిరెడ్డి రాజకీయ ప్రస్థానం తెలుగుదేశంలో ప్రారంభమైంది. సామాన్యకార్యకర్తగా పార్టీలో చేరిన ఆయన ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ కొంతన్ పల్లి గ్రామ అధ్యక్షుడిగా పనిచేశారు. 2011లో కొంతన్ పల్లి ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. అనంతరం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో భాగంగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014 నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అండదండలతో శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.రెండు పర్యాయాలు పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేశారు. 2024 లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### ఆధ్యాత్మిక సేవలోనూ..

వెంకట్రామిరెడ్డికి ఆధ్యాత్మిక సేవంటే ఎనలేని ప్రీతి. దేవునిపట్ల అపారమైన భక్తి. ఎన్నో ఆలయాల నిర్మాణానికి తనవంతు సహాయం చేశారు. తన స్వగ్రామమైన కొంతన్ పల్లి గ్రామంలో జై హనుమాన్ గుడి నిర్మాణానికి రూ.10 లక్షలు, వెంకటేశ్వర స్వామి ప్రహరీ గోడ కొరకు 2 లక్షల రూపాయలు, ఎస్సీ వాడలోని పోచమ్మ గుడి నిర్మాణానికి సుమారు 6 లక్షల రూపాయలు, శివంపేట మండల బాగలాముఖి శక్తి పీఠానికి 116000/-రూపాయలు, వీటితో పాటు శివంపేట్ మండలంలోని పలు గ్రామాలలో కొత్తగా నిర్మిస్తున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ జగదంబ ఆలయ నిర్మాణానికి సిమెంట్ సంచులు తన వంతు సహాయంగా విరాళాలు అందజేశారు. వీటితో పాటు ప్రతి సంవత్సరం దొంతి గ్రామంలోని వేణు గోపాలస్వామి గోశాలకు పశుగ్రాసం అందిస్తారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరకు తన వంతు విరాళం అందజేస్తారు.

### యువతకు ప్రోత్సహం..

యువతతోనే దేశ పురోగతి అని నమ్మిక వెంకట్రామిరెడ్డి యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువకులను క్రీడా పోటీలలో రాణించాలనే వారికి క్రీడా వస్తువులు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందిస్తాను. జిల్లా రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన యువకులకు ప్రోత్సహంచేందుకు ఆర్థిక సాయం అందించారు. వీటితోపాటు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ స్వాతంత్ర దినోత్సవాలకు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తారు.యువకులకు స్వయం ఉపాధి లో భాగంగా హరిజనులకు సుమారు 150 మందికి డప్పులు ఇప్పించారు. చదువుల్లో రాణించే యువతకు ఉన్నత చదువులకోసం ఆర్థిక సహాయం అందించారు.



### స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్దం

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయాలని ఆశిస్తున్నారు. సిరి న్యూస్ ఈవిషయంపై ప్రశ్నించగా..కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శివంపేట్ మండల ప్రజలు నిర్ణయిస్తే వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన చెప్పారు.

### రెండుసార్లు పీఏసీఎస్ చైర్మన్ గా ఎన్నిక

2014లో మొదటిసారిగా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, డైరెక్టర్ల సహాయ సహకారాలతో చైర్మన్ గా ఎన్నికయ్యారు .మొదటిసారిగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో రైతులు పండించిన దాన్యం సొసైటీ ద్వారా నూరుశాతం కొనుగోలు చేయింఆరు. అమ్మిన ధాన్యానికి డబ్బులు సకాలంలో రైతులకు అందేలా కృషి చేశారు. మొదటిసారి రైతులకోసం ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి 2018 లో రెండోసారి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన ప్రతి ధాన్యం కొనుగోలు చేసిన వడ్ల పై వచ్చిన బోనస్ రూపాయలతో కోటి 20 లక్షల వ్యయంతో నూతన కార్యాలయం కట్టించారు.మండలంలోని ప్రతి గ్రామంలో రైతులకు ఇబ్బంది లేకుండా వడ్ల కనుగోల కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు రైతులకు విత్తనాలు ఎరువులు కొరత లేకుండా చూస్తున్నారు.



### నీటి సమస్యను తీర్చిన అపర భగీరథుడు..

శివంపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో దేవాలయాలతో పాటు గ్రామాలలో నీటి సమస్య ఉన్న దగ్గర సుమారు ఇప్పటివరకు 25 బోరు బావి తో పాటు మోటార్ ఇప్పించడం జరిగింది.

### మృతుల కుటుంబాలకు ఆరిక సాయం..

శివంపేట్ మండలంలోని పార్టీలకు అతీతంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తారు. మరణించిన వారి కుటుంబానికి, ప్రమాదాలకు గురైన వారి కుటుంబాలకు మెరుగైన చికిత్స కొరకు అనేక కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. వాటితో పాటు నిత్యావసర సరుకులు అందిస్తారు. గ్రామాలలో వీధి దీపాలు ఎల్ఈడి లైట్స్ అందజేశారు.

### ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత..

పేదింటి ఆడపడుచుల వివాహానికి సహాయ సహకారాలు అందిస్తారు.మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఆడపడుచు వివాహానికి పేదింటి పెండ్లికి పుస్తె మెట్టెలు అందజేస్తారు. ఇప్పటివరకు దాదాపు 50మంది ఆడపడుచుకులకు వివాహానికి పుస్తె, మెట్టెలు అందజేశారు. అంతేకాకుండా పేదిండ్లలో వివాహఖర్చులకోసం ఆర్థిక అందించారు.

### ఎమ్మెల్యే గెలుపులో కీలక పాత్ర

నర్సాపూర్ ప్రస్తుత ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, రెండు పర్యాయాలు గెలిచిన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎలక్షన్లో గెలుపులో చింతల వెంకటరామంరెడ్డి కీలకపాత్ర పోషించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కార్యకర్తల కుటుంబాలతో కలిసి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల్లో వారి గెలుపులో కీలక పాత్ర పోషించాడు.

# సహకార దృక్పథంతోనే సహకార సంఘం బలోపేతం




- లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం
- మూడు పర్యాయాలు సంఘం బలోపేతానికి కృషి చేశా
- మహాజన సభ లో సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి

**కౌడిపల్లి, ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** లాభాల బాటలో మహమ్మద్ నగర్ సహకార సంఘం నడుస్తుందని, సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం మహమ్మద్ నగర్ గేట్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం మహాజన సభ సహకార సంఘం అధ్యక్షులు బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంగం ఈ వార్షిక లావాదేవీలను సభకు వివరించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం సొసైటీ కోటి రూపాయల పైగా లాభాల బాటలో నడుస్తోంది అని అన్నారు. సొసైటీ రైతులకు స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. సహకార సంఘం సేవలు రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో అసైన్డ్ భూమి రుణాలు ఇవ్వలేమని ఇప్పుడు వచ్చిన జీవో ప్రకారం కొత్త రుణాలను అందిస్తున్నామన్నారు. చిన్న తరహా పరిశ్రమకు నాలుగు లేదా ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు 30 లక్షల వరకు రుణాన్ని పొందవచ్చని సూచించారు. సంఘానికి 364 మంది సభ్యత్వం కలిగి ఉందని సంగం షేర్స్ కోటి 11 లక్షల 30 వేల ఎనిమిది వందల తొంబై ఏడు రూపాయలు కలిగి ఉందన్నారు సంఘము వద్ద కొనుగోలు ద్వారా వచ్చిన కమిషన్ నుండి సంఘం యొక్క నిర్వహణ ,సిబ్బంది వేతనం నూతన కార్యాలయ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సొసైటీ ద్వారా 1108 మంది రైతులకు 8 కోట్ల 40 లక్షల 37,296 స్వల్పకాలిక రుణాలు ఎల్టి లోన్స్ 52 మంది రైతులకు గాను 45 లక్షల 3358 రుణాలు అందించమన్నారు సంఘం నుండి 1159 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని మరో 415 మంది రైతులకు మాఫీ రావాల్సి ఉందని అన్నారు .30 మంది రైతులు అర్హత లేని వారు రుణమాఫీ రాలేదన్నారు. సంగం సభ్యులు రైతుల సూచనల మేరకు రెండు లక్షల వరకు ఉన్న ఖాతాదారులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. వెంటనే రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని అలాగే గోదాంలు నూతనంగా నిర్మించిన సంఘం భవనానికి ప్రహరి గోడ, తదితర అంశాలపై తీర్మానించారు. తాను మూడు పర్యాయాలు సంఘం అధ్యక్షులుగా కొనసాగాలని ఫిబ్రవరి 14 పదవీకాలం పూర్తుందని 15 సంవత్సరాలు తనను ఆదరించిన సంఘం సభ్యులకు రైతులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంఘం అభివృద్ధికి తాను ఎప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, డిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, డైరెక్టర్లు గాదె రాయగిరి, రమేష్ గుప్తా, పోచయ్య ,నర్సింలు మల్లేశం,రాములు,బాలు నాయక్, సొసైటీ పరిధి రైతులు, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,రఘు పటేల్, పాంఢ్ర నర్సింగరావు ,బోయిని వీరయ్య ,బాల గౌడ్, ,వెంకన్న, సంజీవ్, కుత్బోద్దిన్ ,అర్జున్, సుధాకర్,వీర రెడ్డి,పాంశేకర్, సిబ్బంది సుధాకర్ ,విష్ణు, అనిల్,కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువరైతు ఆత్మహత్య



**గజ్వేల్ ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చెట్టుకు ఉరి వేసుకుని ఓ దళిత యువ రైతు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ధార నాగరాజు (38 ) తనకున్న 30 గుంటల వ్యవసాయ భూమీలో పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఉన్నకొద్ది భూమిలో పంట సరిగా రావడం గగనమైంది. ఈ మధ్యనే అప్పు తెచ్చి నూతన గృహ నిర్మాణం చేశాడు. ఇంటి నిర్మాణం, వ్యవసాయ అవసరాలకు తెచ్చిన అప్పులు తలకు మించిన భారంగా మారింది. రెక్కల కష్టం మీద కుటుంబం నడవడం తలకు మించిన భారంగా మారడంతో ఇక అప్పులు తీర్చే మార్గం కనుచూపుమేరలో లేకపోవడంతో తీవ్ర మనఃస్థాపానికి లోనయ్యాడు. ఏం చేయాలో తెలియక కొండంత బాధను దిగమింగుకుంటూ బుధవారం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరి వేసుకొని తనువు చాలించాడు. మృతుడు నాగరాజుకు తల్లి పెంటమ్మ తో పాటు భార్య రాజమణి, ఇద్దరు కుమారులు కళ్యాణ్ ( 15 ), రాజు ( 12 ) ఉన్నారు. మృతుడు నాగరాజు ది నిరుపేద కుటుంబం అయినందున ప్రభుత్వ పరంగా కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ



**వెల్దుర్తి ఫిబ్రవరి 6, సిరి న్యూస్:** వెల్దుర్తి మండలకేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత మరియు కుక్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు జరుగు తున్న క్లాసులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని తెలిపారు. అదేవిధంగా పదో తరగతి ఫిజిక్స్ క్లాస్ రూమ్ లో విద్యార్థు లను పలు ప్రశ్నలు వేసి ఆయన సమాధా నాలు రాబట్టారు.మొత్తం మీద వచ్చే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యా యులు ఉదయం సాయంత్రం వేళలో జరు గుతున్న స్పెషల్ క్లాసులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల ల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం స్నాక్స్ అందజేయాలని అన్నారు.ఈ కా ర్యక్రమంలో ఎంఈఓ అరికల యాదగిరి ఎంఈఓ అరికల యాదగిరి, కుకునూరు పాఠశాల హెచ్ ఓ డి సీతారాం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీతా రెడ్డి



**కౌడిపల్లి ఫిబ్రవరి 06 ( సిరి న్యూస్):** మండల కేంద్రం కౌడిపల్లి గ్రామానికి చెందిన మద్దెల రాములు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. గురువారంనర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆమె వెంట నాయకులు దుర్గా రెడ్డి,మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి,రుద్రప్ప,పోల నవీన్ కుమార్ ,పురుషోత్తం,బొడ్ల నవీన్ గుప్తా, సందీప్ కుమార్, నవీన్,రమేష్ ,మనోహర్ రెడ్డి,కౌడిపల్లి యువసేన సభ్యులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10,11 తేదీల్లో యువతకు క్రీడా పోటీలు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** నెహ్రూ యువక కేంద్రం, మై భారత్ సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో యువతకు ఈనెల 10, 11వ తేదీన జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను జిల్లా ఒలింపిక్ అసోసి యేషన్, సర్దార్ పటేల్ యువజన సంఘం సంయుక్తంగా భారత ప్రభుత్వం, క్రీడల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, షెటిల్ బ్యాడ్మింటన్ అండర్ 1429 క్రీడాకారులకు నిర్వహిం చనున్నారు. సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో పోటీలు జరుగుతా యని సంఘం అధ్యక్షుడు శేష్వంత్ గౌడ్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మచ్చేందర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ కి సంబందించినటువంటి క్రీడాకారులు నమోదు చేసుకోవాలన్నారు. పాల్గొనదల్చుకున్న క్రీడా జట్లు నమోదుకు 9985351 111 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# రామ,శివ లక్ష లిఖిత నామ పత్రాలు అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** హరిహర లిఖిత మహాయజ్ఞం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన నిర్వహించారు. అందులో భాగంగా గురువారం రోజు సిద్దిపేటతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి లక్షకు పైగా రామ,శివ నామాలు లిఖించిన పత్రాలను నాసర్ పుర హనుమాన్ దేవాలయంలో సీతారామాంజనేయ సేవా సమితి వారు సేకరించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కు దేవాలయంలో అందజేశారు.ప్రతి భక్తుడు భక్తితో లిఖించి అందించడం వారి భక్తికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో పెందోట శ్రీనివాస చారి, బోనాల శ్రీనివాస్, అయిత శ్రీకాంత్, జాప మధు, కాసోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేశా..

సిరి ఇంటర్వ్యూ



- అవకాశం వస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తా
- రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్‌తో చేగుంట సిరి ప్రతినిధి ముఖాముఖీ..

చేగుంట, సిరి న్యూస్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 :

**సిరి ప్రతినిధి :** మీ రాజకీయ ప్రస్తావన ఎలా మొదలైంది?

**భాస్కర్:** నేను పంచాయతీలు ఒక వార్డ్ మెంబర్ గా , తర్వాత మా గురువుగారు అయినటువంటి అప్పటి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి శిష్యుడుగా నా రాజకీయ ప్రస్థానం మొదలైంది, ప్రస్తుతం వారి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నమ్మిన బంటుగా ఉంటున్నాను,

**సిరి ప్రతినిధి :** ప్రస్తుతం మీరు మాజీ సర్పంచ్ గా ఉన్నారు కాదా మీరు గత 5 సంవత్సర కాలంలో మీ గ్రామ ప్రజలు మీ పాలనా పైన నమ్మకం ఉన్నదా?

**భాస్కర్:** ఉన్నారు,మా పాలకవర్గం సభ్యులు అందరం కలిసి ప్రజల సమస్యల తీర్చుటకుఎంతో కృషి చేసినం,

**సిరి ప్రతినిధి :** మీ సర్పంచ్ పదవి కాలంలో మీకు సంతృప్తి ఇచ్చిన అంశం,

**భాస్కర్:** మా గ్రామం లో వింత వ్యాధితో 489 పశువులు చనిపోతే మా నాన్న గారి పేరు మీద (కాషాబోయిన విట్టల్ ), నాలుగు లక్షల రూపాయలు , నా సొంత డబ్బులతో 8 గ్రామాల పశువుల శాంపిల్ తీసుకొని ల్యాబ్స్ పంపి , వ్యాధి నిర్మూలనకు చేసిన పని నా జీవితంలో మర్చిపోని అంశం,

**సిరి ప్రతినిధి :** మీ గ్రామం లో ఇంకా చేయవలసిన పనులు ఏమిటి?

**భాస్కర్:** కరెంట్ సమస్య, సబ్ స్టేషన్ ఏర్పాటు కు కృషి చేస్తా,

**సిరి ప్రతినిధి :** వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా, మీ ఎజెండా ఏమిటి,

**భాస్కర్:** చేస్తాను, ఇప్పుడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఉన్నది కాబట్టి, మరియు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్న సహాయం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా,

**సిరి ప్రతినిధి :** మిమ్మల్ని సర్పంచ్ గా ఎందుకు గెలిపించుకోవాలి,

**భాస్కర్:** గ్రామంలో, మండలంలో నమ్మకంతో హార్డ్ వర్క్ చేస్తాడని ప్రజల్లో విశ్వాసం, గ్రామంలో యువత ఫాలోయింగ్,

**సిరి ప్రతినిధి :** ప్రస్తుతం ప్రభుత్వ పాలన పై మీ అభిప్రాయం?

**భాస్కర్:** బాగుంది, రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చినట్టు హామీలను అమలు చేస్తారని నమ్మకం నాకుంది,

**సిరి ప్రతినిధి :** గతంలో మీరు తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు రాంపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారు కదా?

**భాస్కర్:** అవును,

**సిరి ప్రతినిధి :** అప్పటి ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి, ఇద్దరిలో ఏ ప్రభుత్వానికి మీరు సపోర్ట్ చేస్తారు?

**భాస్కర్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి,

**సిరి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు?,

**భాస్కర్:** నేను సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి మా గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్, వీధుల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు లేక మా ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు, నేను ఎమ్మెల్యే కి ఎంత విన్నవించిన, పనులు కాలేదు, చివరికి నేను తెరాస పార్టీ కి 2024,లో రాజీనామా చేసి మళ్ళీ కాంగ్రెస్ గూటికి వచ్చాను, అప్పుడు మా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో, మా జిల్లా మంత్రుల సహాయంతోమా గ్రామం లో 65 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ఒక సంవత్సరం కాలంలో చేశాను.

# వైద్యారోగ్యశాఖ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**అందోల్, సిరి న్యూస్ ఫిబ్రవరి 6 :** తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో, వ్యాధుల, చికిత్సల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు ప్రసాద్, కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, సహ అధ్యక్షులు జక్కుల రాములు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కటకం శంకర్, శ్రీనివాస్, రేష్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పిఎసిఎస్‌ల సేవలు విస్తృతపరచాలి



- నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి
- డిజిటల్ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


**కొల్చారం,ఫిబ్రవరి 6 సిరి న్యూస్:** ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృతపరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోడౌన్ ని తనిఖీ చేశారు. ఎరువులు నాణ్యత, పంట విస్తీ ర్ణానికి అనుగుణంగా రైతులకు సరిపడా ఎరువు లు అందుబాటులో ఉంచుకోవడం సంబంధిత వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసురం తండా కు సంబంధించి రైతుల పొలాలకు నేరుగా కలెక్టర్ వెళ్లి మండల వ్యవసాయ అధికారుల ద్వారా డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట సర్వే జిల్లాలో పగడ్బందీగా అమలు జరుగుతుందని, పంట డిజిటల్ సర్వేలో ద్వారా, పంటల విస్తీర్ణం, పంట దిగుబడి, పంట నష్టం, ,సంబంధించిన సమగ్ర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా పంటల ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. దీని కనుగుణంగా పంటలకు సంబంధించిన అవసరాలను గుర్తించవచ్చు అని పేర్కొన్నారు పంటల సర్వే ద్వారా పంటల సాగుకు సంబంధించిన వివరాలను సేకరించి అంచనా వేయడంలో మండల వ్యవసాయ అధికారులు వారి పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 6 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని గురువారం నాడు పి ఎం యు టీం ఫణి కుమార్, రంజిత్ లు బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తో కలిసి వివిధ వార్డులలో తిరిగి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ని పారిశుద్ధ్య పనుల వివరాలు, చెత్త సేకరించే విధానం, చెత్తను డంపు చేసే పద్ధతి, చెత్త సేకరించే వాహనాల యొక్క సమాచారం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్తను సకాలంలో సేకరించి ప్రజలకు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణ కొనసాగించాలని వారు సూచించారు.

# డంపింగ్ యార్డ్ లో భారీ అగ్నిప్రమాదం





**నారాయణఖేడ్, ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** ఖేడ్ మున్సిపాల్ పట్టణానికి చెందిన చెత్తను సేకరించి జూకల్ శివారులో డంపింగ్ చేస్తారు. గురువారం నాడు ఎవరో ఆకతాయిలో మందు బాబులో కానీ డంపింగ్ యార్డ్ కు నిప్పు పెట్టడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో మంటలు తీవ్రంగా వ్యాపించి చుట్టుపక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న నారాయణఖేడ్ అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

# కౌడిపల్లి లో తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు



**కౌడిపల్లి, ఫిబ్రవరి 6( సిరి న్యూస్) :** బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల రెడ్డి సంఘం సభ్యులు ఏఎస్ఐ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. రాజ్యాంగంపై గౌరవం లేకుండా ఓ బాధ్యత గల పదవిలో ఉండి ఇలా కులాల మధ్య చిచ్చు లేపడం తీన్మార్ మల్లన్నకు సరికాదని వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గౌ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాణిక్య రెడ్డి, వీర రెడ్డి ,నందన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడికి సన్మానం



**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వోల్లాస్ మల్లేష్ గౌడ్ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.. అనంతరం పేట మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్నివర్గాల ప్రజలకు చేరువయ్యేలా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బి.కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్



**చేగుంట ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బి కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ తోపాటు మెతకుపల్లి సతీష్ రెడ్డి, రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, ఖాజీపూర్ శ్రీ కొట్టాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తోట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రభాత రావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు యుగంధర్ రావు జె వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్ కుమార్, మాజి సొసైటీ చైర్మన్ తాడెం వెంగళరావు, అమరేందర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, అయితే పరంజ్యోతి, జూకంటి రాజు గౌడ్ సంద్రగు శ్రీకాంత్, రాజు, వెంకటేష్, రాధాకృష్ణ తదితరులున్నారు.

## నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- మాత్రల పంపిణీ వంద శాతం జరగాలి
- జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి
- కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 6(సిరి న్యూస్) :** జిల్లాలో ఈనెల 10 వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం-2025 పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ సందర్భముగా కల్లెక్టర్ మాట్లాడారు .జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలనే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని అన్నారు తెల్లాపూర్ , అమీన్పూర్ , జి హెచ్ ఏం సి లాంటి అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా టాబ్లెట్ అందని పిల్లలందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుణి డా .గాయత్రీ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా,బి సి సంక్షేమాధికారి జగదీశ్ ,డీఈఓ వెంకటేశ్వర్లు , సంబంధిత శాఖల అధికారులు, వివిధ ఎన్ జి ఓ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు..

**సంగారెడ్డి, ఫిబ్రవరి 6 ( సిరి న్యూస్ ) :**అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను హెచ్చరించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిడిపివోలు అంగన్వాడీ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణం, టాయిలెట్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి.టాయిలెట్స్ కు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. కరెంట్ మీటర్ల కనెక్షన్లు ఏర్పాటుకై ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీ తో సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపిఓలు ప్రతిరోజు విధిగా తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు జిల్లాలో అంగన్వాడీ సూపర్వైజర్లు సిడిపివోలు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకమీదట అలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని అన్నారు నారాయణఖేడ్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సంఘటన జిల్లాలో మరి ఎక్కడ జరగకుండా అధికారులు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను సురక్షితమైన భవనాలకు తరలించాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో నిర్వహించాల్సిన సమావేశాలు, విధులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పోషణ అభియాన్ టీములను ఆదేశించారు అంగన్వాడి కేంద్రాల్లో నిర్ణీత సమయానికి, క్రమం తప్పకుండా తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించాలని ఈ సమావేశాలకు సూపర్వైజర్లు, సిడిపిఓ స్థాయి అధికారులు క్రమం తప్పకుండా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసిడిఎస్ సిబ్బంది వారి విధులను బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయి బాబా, ఈఈ పి ఆర్ జగదీష్, మిషన్ భగీరథ ఈఈ పాష, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని సిడిపివోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత





**వెల్దుర్తి ఫిబ్రవరి 6 సిరి న్యూస్:** హల్దీ వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ తెలిపారు. తహసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి పట్టణ శివారు హల్ది వాగులో నుండి గురువారం పగటి వేళలో ఇసుకను తరలిస్తున్నారు అన్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు చేయగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించామన్నారు. అలాగే సుమారు పది ట్రాక్టర్ల వరకు ఇసుక డంపును స్వాధీనం చేసుకున్నామని తాసిల్దార్ అన్నారు. ఎవరైనా ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తీసుకొని తరలిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. తహసిల్దార్ వెంట ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**రామాయంపేట, ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** రామాయంపేట మండల కేంద్రం లో భారతీ య జనతా పార్టీ పట్టణ, మండల శాఖ ఆ ధ్వర్యంలో మెదక్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు 12 లక్షల వరకు పన్ను మినహా యింపు ఇవ్వడం సామాన్య ప్రజలకు ఎంతో ఊరట నిచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఏమి చేయలేదని సబ్బండ వర్గాలకు ఎలాంటి న్యాయం చేయలేదని పేర్కొ న్నారు. తెలంగాణలో రాబోయే రోజు ల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రజలు బిజెపి చూసి బిజెపిని మంచి మెజార్టీతో గెలి పిస్తారని పేర్కొన్నారు.

అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా రాగి రాములు ను నియమించినందున వారిని బిజెపి నాయ కులు, కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబో యిన శ్రీనివాస్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు చింతల శేఖర్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెలుముల రమేష్,రామా యంపేట ఇంచార్జ్ వెలు ముల సిద్ధరాము లు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బడ్జెట్ కన్వీనర్ బక్కయ్య గారి యాదగిరి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మేంగర్తి సంగయ్య, పట్టణ బిజెపి సీనియర్ నాయకు లు జె.శంకర్ గౌడ్ మండల బూత్ అధ్యక్షులు అధ్యక్షులు నాగరాజు చిన్నోళ్ల శేఖర్,ర వికాంత్, లక్ష్మణ్ ,శ్రీనివాసు,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లం తదితరు లు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు 2నెలల నుంచి జీతాలు లేవు

ఆస్పత్రి సూపర్డెంట్ కి వినతి పత్రం ఇచ్చిన కాంట్రాక్ట్ కార్మికులు



**అందోల్, ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బందికి 2 నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటిసి ఆధ్వర్యంలో జోగిపేట ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సౌజన్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ తెలం గాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రాజ్యం, ఏఐటీయూసీ జిల్లా నా యకులు చిరంజీవి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సెక్యూ రిటీ హౌస్ కీపింగ్ పేషెంట్ కేర్ సిబ్బం దికి 2 నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బంది ఎదురుకుంటున్నారు వీరందరికీ వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరడం జరిగింది . ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జోగిపేట ప్రభుత్వ దవాఖాన సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కార్మికులకు వెంటనే వేత నాలు చెల్లించాలని లేనియెడల రేపటి నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తామని హెచ్చరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి శ్రావణి రాణి నాగరాజ్ లక్ష్మి హరి తదితరు లు పాలుగోన్నారు.

# పంటలకు చీడపీడలు
# జాడలేని వ్యవసాయ శాఖ అధికారులు





**నారాయణఖేడ్, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్):** ముఖ్యంగా నారాయణఖేడ్ డివిజన్లో ఈ యాసంగి పంటగా జొన్న, వరి పంటలు ఎక్కువగా సాగు చేశారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం జొన్న సాగు గణనీయంగా పెరిగింది. అయితే వ్యవసాయ అధికారులు అందుబాటులో లేరు. వ్యవసాయ కార్యాలయం ఎక్కడుందో రైతులకు తెలియదు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలకు వచ్చి రైతులకు పిలిచి అవగాహన కల్పించాలి. వ్యవసాయ అధికారులు రోజు ఒక గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పొలాలు జొన్నపంటను పరిశీలించాలి కానీ అది ఎక్కడ కూడా జరగడం లేదు. దీంతో రైతులే తమకు తెలిసిన విధంగా వ్యవసాయం చేసుకోవడం జరుగుతోంది. పంటలకు చీడపీడలు ఏర్పడ్డప్పుడు ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలో తెలియని పరిస్థితి సంజీవరావుపేట్, ర్వకల్, తుర్కపల్లి, గంగాపూర్ చెందిన కొంతమంది రైతుల పొలాలు జొన్నపంటలకు తెగుళ్లు చోకి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిమందులు పిచికారి చేసిన దారిలోకి రావడం లేదని రైతులు లబోదిబోమంటున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు చెబుదామంటే ఎక్కడ ఉంటారో తెలియదని వాపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ఆఫీస్ ఎక్కడుంటుందో చిన్న సన్న కారు రైతులకు అసలే తెలియదంటున్నారు. రైతు ఎలాగైనా వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్ దొరికి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరన్నారు. అదే పెద్ద రైతు ఫోన్ చేస్తే వాళ్ళ వద్దకు వచ్చి చూసి వెళుతున్నారు. కానీ మాలాంటి చిన్న రైతులను మాత్రం ఈ వ్యవసాయ అధికారులు పట్టించుకున్నపాపాన పోవడం లేదని చిన్న సన్న కారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిన్న సన్నకారు రైతుల వద్దకు వచ్చి క్షేత్రస్థాయిలో చూసి వారికి ఏ మందులు చల్లాలో ఏ మందులు పిచికారి చేయాలో తెలపకపోవడంతో చిన్నరైతులు వారికి తోచిన విధంగా నారాయణఖేడ్ లోని అందుబాటులో ఉన్నఫర్టిలైజర్ షాప్ వద్దకు వెళ్లి వారు ఇచ్చిందే తీసుకొని వచ్చి తమ పొలాలకు మందులు చల్లడం పిచికారి చేయడంతో అది పనిచేయడం లేదన్నారు. దీంతో రైతు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పుల పాలు అవుతున్నారు. ప్రస్తుతం రైతులు వరి, జొన్నపంటలకు తెలిసి తెలియక అధిక మోతాదులో యూరియా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల ఇంకా కొన్ని రోగాల బారినపడి వరి, జొన్న పంటలు నాశనం అవుతున్నాయి. రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి సరియైన సూచనలు చేయాలని రైతులు కోరుతున్నారు. అందుబాటులో లేక రైతులే తెలిసి తెలియని మందులను వాడి పంటలను నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి సూచనలు ఇచ్చి పంటలకు తగు చర్యలు తీసుకునే విధంగా చేయాలని రైతులు కోరుతున్నారు.

## బెస్ట్ డివోషనల్ డైరెక్టర్ గా డా.కావూరి శ్రీనివాస్



**కాసాల, ఫిబ్రవరి 6 సిరి న్యూ స్:** ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కాసాల సిద్దేశ్వరాలయం ఉత్తమ టెంపుల్ రీసర్చ్ డాక్యుమెంటరీ ఫిల్మ్‌గా ఎంపికయ్యింది. దీనిని రూపొందించిన డా.కావూరి శ్రీనివాస్ ఈనెల 9న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోని ఎన్టీఆర్ ఆడిటోరియం హైదరాబాద్ నందు అవార్డు బెస్ట్ డివోషనల్ డైరెక్టర్ అవార్డు అందుకోనున్నారు. వేయి సంవత్సరాల చరిత్రగల కాసాల గ్రామ వాసులుగా గర్వించదగ్గ గ్రామస్థులు పలువురు కొనియాడారు. శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

# కార్మికుల శ్రేయస్సే సీఐటీయూ లక్ష్యం

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్



**మనోహరబాద్, ఫిబ్రవరి 6 సిరి న్యూస్:** మనోహరబాద్ మండలం లోని రామయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇండస్ మెడికేర్ పరిశ్రమలో వేతన ఒప్పందం జరిగిన సందర్భంగా ఆయనను కార్మికులు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే కార్మికులు పరిశ్రమ ఆవరణలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ జనరల్ బాడీకి హాజరై ఆయన మాట్లాడుతూ ఇండస్ మెడికేర్ పరిశ్రమలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. వీడిఏ రూ.2.05 పైసల నుండిరూ.3 కు పెరుగుదల, మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్ మూడు లక్షల నుండి 5 లక్షలకు పెరుగుదల, వీటితోపాటు అన్యువల్ ఇంక్రిమెంట్, సర్వీస్ వెయిటేజ్, ఫెస్టివల్ అలవెన్స్, పెట్రోల్ అలవెన్స్, షిఫ్ట్ అలవెన్స్, అలాగే 7 మంది పర్మనెంట్, మరొక 10మంది కార్మికుల పర్మనెంట్ గురించి 2025,2026 చర్చించడానికి యజమాన్యం అంగీకారిచడం జరిగిందని, మినిమ గా ₹10,200ల నుండి గరిష్టంగా రూ.15000 పైగా సాధించుకున్నారని ఇలా మెరుగైన వేతన ఒప్పందాలు చేయడం సిఐటియూ కే సాధ్యమన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి సీఐటీయూ గెలిపించుకొని, మెరుగైన వేదన ఒప్పందాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సీఐటీయూ పోరాటాలు చేసిన చోట కనీస వేతనాలు పరిశ్రమల యజమాన్యాలు అమలు చేస్తున్నాయని అలాగే రాబోయే కాలంలో పరిశ్రమలలో కనీస వేతనాలు అమలు చేయని చోట అమలు చేసే విధంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలలో లేబర్ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. గత 10 సంవత్సరాలుగా 71 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాలజీవోలను సవరించ లేదన్నారు. మూడోసారి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ల గా చేసి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు ఉమ్మడి జిల్లాకు ఒకరే లేబర్ అధికారి ఉండడంతో పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే మెదక్ సిద్దిపేట జిల్లాలకు జిల్లా లేబర్ అధికారి ని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ మెడికేర్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి బాలేష్, సీఐ టీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్, ఇండస్ మెడికేర్ ఎం ప్లాయిస్ యూనియన్ నాయకులు తిరుపతి ,ఉపేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, గిరి, స్వామి, సుజాత, సత్యనారాయణ, పాల్గొన్నారు

# క్యాలెండర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6(సిరి న్యూస్):** తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్ఓఏ) క్యాలెండర్‌ను గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవిష్కరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, టీఎన్ఓఏ జిల్లా అధ్యక్షురాలు ఏ. లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కె. సుమలత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. ఇమ్రాన్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ఎంఓ ఆంజనేయులు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ సందీప్, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ స్నేహ జిగిషా, అడిషనల్ డైరెక్టర్ విజయ శాంతి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ, టీఎన్ఓఏ కార్యదర్శి ఆర్. నాగేందర్, సహాయ కార్యదర్శి ఆర్. సురేష్, కోశాధికారి ఎం. సంగ్రామ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎ. గోపాల్, ఈసీ సభ్యులు కె. జ్యోతి, ఎం.డి. షఫీ, పి. సుధాకర్ రెడ్డి, పి.జి. మన్మోహన్, సిహెచ్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి



**జిన్నారం, ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** జిన్నారం మండలానికి బస్సు సర్వీసులు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు జీడిమెట్ల డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు వివిధ గ్రామాలను కలుపుకొని మండల కేంద్రానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు . ఆర్టీసీ యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరేష్ ఇనగండ్ల నరేష్ కోటేష్ గౌడ్ శంకరయ్య పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతరకు సర్వం సిద్ధం



**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 6 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం బొల్లారంలోని అంగరంగ వైభవంగా జరగబోయే మల్లికార్జున స్వామి జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బి చంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వంశపారపర్యంగా జాతరను నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం నాడు మైలు పోలు, శనివారం నాడు గంగపటం, ఆదివారము నాడు మల్లికార్జున స్వామి కళ్యాణం, సోమవారం నాడు నాగవెల్లి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందరూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొంది అభివృద్ధి చెందాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు.





సిరి ఇంటర్వ్యూ

# వయసులో చిన్న.. సేవలో మిన్న..

- సేవకు వయసు అడ్డు రాదని నిరూపించాడు యువకుడు పుట్టి సందీప్
- ఆపదలో ఉన్న వారికి తక్షణమే ఆర్థిక సాయం

సమాజసేవ చేయడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడానికి వయసు అడ్డు రాదని ఆ యువకుడు నిరూపించాడు. తనకు ఉన్న దానిలో సేవ చేయడానికి ఉపయోగించడంతోపాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండి అందరి మన్ననలు పొందడం జరుగుతుంది. రామాయంపేట పట్టణానికి చెందిన పుట్టి సందీప్ గత కొంతకాలంగా తనదైన పద్ధతిలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.

- రామాయంపేట, సిరి న్యూస్ ప్రతినిధి, ఫిబ్రవరి 7







**సిరి ప్రతినిధి :** సేవా కార్యక్రమాల వైపు దృష్టి ఎలా మళ్లింది?

**పుట్టి సందీప్ :** మా తల్లిదండ్రులు నన్ను ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగం పొందాలని కోరిక మేరకు చదివించడం జరిగింది. చదువు పూర్తయ్యాక ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న రోజుల్లో చుట్టుపక్కల ప్రజలతోపాటు పట్టణ ఇతర గ్రామాల్లో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూశాను. ఏళ్ల తరబడి పలు సమస్యలతో బాధపడడం చూసిన నాకు వారిని ఆదుకోవాలని సంకల్పం నెలకొంది. ప్రైవేట్ కంపెనీలో కొంతకాలం జాబ్ చేసి సంపాదించిన డబ్బులో కొంతమేరకు సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుంది. పేద ప్రజల సమస్యలు తీర్చడంతో పాటు వారికి సహాయాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉంది..

**సిరి ప్రతినిధి :** సేవా కార్యక్రమాలు చేస్తుంది ఎవరికోసం.

**పుట్టి సందీప్ :** నేను కేవలం సేవా కార్యక్రమం చేసేది నిజంగా సమస్యలు ఉండి పేదరికంతో బాధపడుతున్న వారికి మాత్రమే. భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు మెరుగుపరుచుకుంటాను. కేవలం నా యొక్క ఆరో వార్డు, పట్టణం మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడమే నా లక్ష్యం.

**సిరి ప్రతినిధి :** భవిష్యత్ కార్యాచరణ ఏమిటి.

**పుట్టి సందీప్ :** నా ముందు ఉన్నది ఒకే ఒక లక్ష్యం. పేద ప్రజలకు అండగా నిలబడటం. తోచినంత సహాయం చేయడం. వారికి అండగా నిలబడి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందులో చూడడంతో పాటు నా సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు అందిస్తాను.

**సిరి ప్రతినిధి :** రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఏమైనా ఉందా.

**పుట్టి సందీప్ :** నేను చేసే సేవా కార్యక్రమాలు చూసి చాలామంది రాజకీయాల్లోకి రావడానికి ఇది చేస్తున్నవని అడగడం జరుగుతుంది. కానీ నాకు అలాంటి ఆలోచన ఏమీ లేదు. సేవా కార్యక్రమాలకు రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉంది. భవిష్యత్తులో పరిణామాలు ఎలా ఉంటాయో దాన్నిబట్టి చూద్దాం.

**సిరి ప్రతినిధి :** ఇప్పటివరకు చేసిన సేవా కార్యక్రమాలు ఏమిటి.

**పుట్టి సందీప్ :** తాగునీటి సమస్య చూసి పేద ప్రజలకు ఉచితంగా నీళ్లు ఇవ్వాలని ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందించడం జరుగుతుంది. కంటి సమస్యలను బాధపడుతున్న వారి కోసం ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి అద్దాలు అందించడంతోపాటు ఆపరేషన్లు ఉన్న వారిని నేరుగా సొంత ఖర్చులతో వాహనాల్లో హైదరాబాద్ తో పాటు కొన్ని కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించి వారిని తిరిగి వారింటి వద్ద చేర్చడం జరిగింది. నిరుపేద వివాహాలకు పుస్తె మట్టలు అందించడం జరిగింది. ఎవరైనా చనిపోయిన నిరుపేద కుటుంబం మరియు పేద స్థితిలో ఉన్న వారికి నిత్యవసర సరుకులతో పాటు కూరగాయలు బియ్యం అందించడం జరిగింది. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుంది.

**సిరి ప్రతినిధి :** సేవా కార్యక్రమాల పట్ల స్పందన ఎలా ఉంది.

**పుట్టి సందీప్ :** ఇప్పటివరకు నా నుండి సహాయం పొందిన వారితో పాటు నా స్నేహితులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రజలు అభినందించడంతోపాటు తమ వంతు కూడా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరుగుతుంది. నా ఉద్దేశ్యం ఒకటే నాకు అండగా ఉండడం కంటే పేద ప్రజలకు, ఆపదలో ఉన్న వారికి మీకు తోచినంత సహాయం చేయాలని వారిని కోరడం జరిగింది.

**సిరి ప్రతినిధి :** రాజకీయాల్లోకి వస్తే ఆదరణ ఎలా ఉంటుంది.

**పుట్టి సందీప్ :** నేను మొదటినుంచి ఏ రాజకీయ పార్టీకి పనిచేయలేదు గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి నాయకునిగా పనిచేశాను. విద్యార్థి నాయకుల నుండి మొదలుకొని సంఘ సేవలు చేస్తున్న తరుణంలో ప్రజల నుండి మంచి ఆదరణ లభించింది. ఇది ఎప్పటికీ ఉంటుందని నమ్మకం నాకు ఉంది.